# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 14 మార్చి 2023


## పారదర్శకంగా నిర్వహించాం - జిల్లా ఎస్పీ అన్బురాజన్



**జమ్మలమడుగు, మార్చి 13, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో పారదర్శకంగా జరిగాయని ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటింగ్ నిజాయితీగా వినియోగించుకోవాలని కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ నియమావళిని ఎస్పీ స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌ను స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఓటర్లకు ఓటు ఓటింగ్ సమయంలో రెవెన్యూ సిబ్బంది ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వైద్య సిబ్బందిని పర్యవేక్షణగా ఉంచారు. అలాగే గ్లూకోజ్, ఓఆర్ఎస్, తాగునీటి సదుపాయం కల్పించారు. ఉదయం నుంచి ఓటర్లు గంటల కొద్దీ ఎండలో సైతం క్యూలో వేచి ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జమ్మలమడుగు పట్టణం మండల పరిధిలోని ఆయా ప్రముఖులు తమ ఓటు హక్కు ఉదయాన్నే వినియోగించుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ సదాశివయ్య, ఎస్సై పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గాలివీడులో ఘర్షణ

### పట్టభద్రులు 78 శాతం, ఉపాధ్యాయులు 97 శాతం పోలింగ్



**గాలివీడు, మార్చి 13 ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గాలివీడులో టీడీపీ వైకాపా శ్రేణుల మధ్య ఘర్షణ జరిగింది. సోమవారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంకాలానికి పట్టభద్రులు 1119 ఓట్లకు గాను 875 ఓట్లు నమోదుతో 78 శాతం,ఉపాధ్యాయులు 64 ఓట్లకు 62 ఓట్లతో 97 శాతంగా నమోదయ్యాయని పోలింగ్ ఆఫీసర్ జి.ఇ సానుల్లా పేర్కొన్నారు.ఇదిలావుండగా మధ్యాహ్నం వరకు సజావుగా సాగిన పోలింగ్ 3 గంటల ప్రాంతంలో దొంగ ఓట్లు వేస్తున్నారని,,దీంతో ఒక్కసారిగా వైకాపా,టీడీపీ నాయకుల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఇద్దరి మధ్య తోపులాట జరగడంతో పాటు ఇరువర్గాలు దాడికి ప్రయత్నించగా అక్కడే వున్న పోలీసులు శ్రేణులను చెదరగొట్టారు.వెంటనే గాలివీడుకు చేరుకున్న రాయచోటి సి.ఐ సుధాకర్ రెడ్డి స్థానిక ఎస్సై వెంకట శివ కుమార్ తో కలసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటింగ్ ప్రశాంతం

## ఉపాధ్యాయ ఓట్లు 91.31, పట్టభద్రుల ఓట్లు 72.01 శాతం నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయరామరాజు





**కడప, మార్చి 3ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా 38 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు, 93 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ సజావుగా, ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా సాగిందన్నారు.సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం కాగా.. నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రంలోకి చేరుకున్న వారందరూ ఓటుహక్కు వినియోగించుకునేంత వరకు పోలింగ్ కొనసాగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ లో 91.31% ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ లో 72.01% మేర తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేపట్టడంతో.. మొత్తం మీద జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్నారు. కాగా.. సోమవారం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండీ కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు.. జేసి సీఎం సాయికాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.











## పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





**రాయచోటి, మార్చి 3ప్రభాతవార్త:**

రాయచోటి శాసన సభ నియోజకవర్గం పరిధిలో పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లతో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ పోలింగ్ కేంద్రాలను జిల్లా పోలీసు యంత్రాంగం అధికారం ముమ్మర పర్యవేక్షణ చేయడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ రాయచోటి పట్టణం డైట్ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఎన్నికలలో పోలీసు యంత్రాంగానికి ఎలాంటి మచ్చ లేకుండా నిర్వహించడం జరిగింది. రాయచోటి పట్టణంలో నాలుగు కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. 103 పోలింగ్ కేంద్రంలో మొత్తం 817 పట్టభద్రుల ఓట్లకు గాను 626 ఓట్లు పోలయ్యాయి. 104 పోలింగ్ కేంద్ర ంలో 860గాను 643 ఓట్లు పోలయ్యాయి. 105 పోలింగ్ కేంద్రంలో 913 ఓట్లతో గాను 633 ఓట్లు పోలయ్యాయి. 106 పోలింగ్ కేంద్రంలో 1173 ఓట్లగాను 814 ఓట్లు పోలయ్యే య పోలింగ్ 72 శాతంగా నమోదైంది. 52 పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 597కు గాను 555 ఓట్లు పోలయ్యాయి. గాలివీడు మండలం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 78 శాతం, టీచర్స్ 97 శాతం, లక్కిరెడ్డిపల్లె మండలం పట్టభద్రుల 78 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 90 శాతం పోలయ్యాయి. రామాపురం మండలం పట్టభద్రుల 83.97 శాతం పోలయ్యాయి. ఉపాధ్యాయుల 90.47 శాతం పోలయా య్యయి. చిన్నమండెం మండలం పట్టభద్రుల ఎన్నికల్లో 79.6 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 90 శాతం పోలయ్యాయి. సంబేపల్లి మండలం పట్టభద్రుల 80 శాతం, ఉపాధ్యాయుల 90 శాతం ఓట్లు పోలయ్యాయి. రాయచోటి పట్టణం 105 పోలింగ్ కేంద్రంలో ఓటర్లు నాలుగు గంటలు సమయం పూర్తయినప్పటికీ క్యూలో ఉండడంతో 40 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ముగిసింది.

**శాసన మండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్, తమీమ్ అన్సారియా**

జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా స్థానిక రాయచోటిలోని ప్రభుత్వ డైట్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కడప - అనంతపురం-కర్నూలు, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రభుత్వ డైట్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఆ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో పరిస్థితిన పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసులు వివిధ అధికారులకు పోలింగ్ ప్రక్రియను సజావుగా జరిగేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## రాజంపేట డివిజన్‌లో పోటెత్తిన ఓటర్లు

### ఉపాధ్యాయులు 93.13 శాతం పోలింగ్ - గ్రాడ్యుయేట్‌లు 71.89 శాతం పోలింగ్

### 6 గంటల వరకు సాగిన పోలింగ్ - పోలింగ్ సరళిపై నిఘావర్గాల ఆరా- పదే పదే ఓటర్లతో భేటీ





**రాజంపేట అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికలు రాజంపేట డివిజన్‌లో ప్రశాంతంగా జరిగాయి. 22 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ సాగింది. రాజంపేట సబ్‌కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డిలు పోలింగ్‌ను పర్యవేక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిఐ, ఎస్‌ఐలు పర్యవేక్షించారు. రాజంపేటలో పోలింగ్ కేంద్రాల్లోకి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, వైసిపి నేత ఆకేపాటి అనిల్‌లను పోలింగ్ అధికారులు అనుమతించారు. పోలింగ్ ప్రారంభం నాటికే గ్రాడ్యుయేట్ ఓటర్లు బారులు తీరారు. రాజంపేట పట్టణంలో మన్నూరు హైస్కూల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల కోసం 2 పోలింగ్ కేంద్రాలు, బాలికల హైస్కూల్లో ఉపాధ్యాయులకు ఒక పోలింగ్ కేంద్రం, గ్రాడ్యుయేట్‌లకు మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల బ్యాలెట్ భారీగా ఉండడంతో ఓటు వేయడం చాలా ఆలస్యమైంది. చాలామంది గ్రాడ్యుయేట్ ఓటర్లు కూడా ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోలేదని తెలుస్తోంది. చెల్లని ఓట్లు భారీగానే నమోదయ్యే అవాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. డివిజన్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లు 12687 మంది ఉండగా 9121 మంది ఓటుహక్కును వినియోగించుకొన్నారు. ఉపాధ్యాయులు 1135 మంది ఉండగా 1057 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు అత్యధికంగా 93.13 శాతం ఓటు హక్కును వినియోగించుకొన్నారు. పట్టభద్రులు 71.89 మంది ఓటు వేశారు. పోలింగ్ ఉదయం 10 గంటల నాటికే ఓటర్లు బారులు తీరడంతో నిఘా వర్గాలు ఒకవైపు, స్థానిక పోలీసు అధికారులు ఒకవైపు ఎవరికి ఓటు వేశారని ఆరా తీస్తూ కనిపించారు. కొందరు పోలీసు అధికారులు నేరుగా ఏ పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని అడుగుతూ కనిపించారు. కొంతమంది అటు ఏజెంట్లతోను, ఇటు పోలింగ్ సిబ్బందితోను, పోలింగ్ అధికారపార్టీకి అనుకూలంగా సాగిందా? వ్యతిరేకంగా జరిగి ఉంటుందా? అని ఆరా తీస్తూ వచ్చారు. రాజంపేట పట్టణంలో మన్నూరు హైస్కూల్లో పోలింగ్ ముగిసిన తర్వాత వైకాపా నేత, జడ్‌పిటిసి భర్త దాసరి పెంచలయ్యను పోలింగ్ కేంద్రంలోకి పోలీసులు అనుమతించడం వివాదాస్పదమైంది. టిడిపి అధికార ప్రతినిధి అద్దేపల్లె ప్రతాప్‌రాజు పెంచలయ్యను పోలింగ్ కేంద్రంలోకి ఎలా పంపుతారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు నచ్చజెప్పి బయటకు పంపించివేశారు. ఆ తర్వాత పెంచలయ్య బయటకు వెళ్లి ఫోన్లో ప్రతాప్‌రాజును పరుషంగా మాట్లాడినట్లు సమాచారం. దీంతో టిడిపి వర్గాలు మన్నూరు హైస్కూల్ సమీపంలో మొహరించారు. ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు నచ్చజెప్పి పంపించివేశారు. రాజంపేట పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి దగ్గరుండి పోలింగ్‌సరళిని పర్యవేక్షించారు. టిడిపి నేతలు కూడ పోలింగ్ కేంద్రాల వద్దనే మకాం వేశారు.

# నత్త నడకన డయాలసిస్ కేంద్రం ఏర్పాట్లు

- రూ.2 కోట్లతో డయాలసిస్ కేంద్రం
- అవస్థలు పడుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు
- ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు కరువు
- ప్రైవేట్ ప్రాక్టీస్‌లో నిమగ్నమైన ప్రభుత్వ వైద్యులు

**బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :**

బద్వేలు నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి ఏర్పాటు చేయాలని అధికారులు సీమాంక్ ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు చేస్తూ డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. చుట్టుప్రక్కల అనేక గ్రామాల నుండి బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి రోజుకు 400 మంది పైగా ప్రజలు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారనే ఉద్దేశ్యంతో ఎప్పుడో బద్వేలులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ ఆలస్యంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయినప్పటికీ నత్త నడకన పనులు సాగుతున్నాయనే విమర్శలు విన్పిస్తున్నాయి. బద్వేలులో డయాలసిస్ కేంద్రం లేక నెలూరు, కడప, ప్రొద్దుటూరు లాంటి ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. సామాన్య రోగి కూడా వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని డయాలసిస్ చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం డయాలసిస్ కేంద్రానికి అవసరమైన నిధులు కేటాయించినప్పటికీ నత్త నడకన పనులు సాగడమేగాక పర్యవేక్షణ కూడా కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బద్వేలులో పెద్ద ఆసుపత్రితో పాటు అన్ని వసతులతో రోగులకు సౌకర్యాలు కల్పించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వలన ఇప్పటికీ చిన్న గదులలోనే రోగులకు చికిత్సలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మరో పక్క వైద్యులు ఉన్నా చికిత్సలు అందించకపోగా ప్రైవేట్ ప్రాక్టీస్ వైపు వైద్యులు వెళుతుండడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్సలు చేయడం లేదనే అపోహలు ఉన్నాయి. ఎంత మంది వైద్యులు బద్వేలు ఆసుపత్రికి వచ్చినా విధులు నిర్వహిస్తూ బద్వేలులో ప్రైవేట్ వైద్యశాలలను ప్రారంభిస్తారు. ఒకవేళ ప్రైవేట్ ఆసుపత్రిలో ఓపి సంఖ్య పెరిగి కాసులు వచ్చాయంటే ఇక ప్రభుత్వ ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడకుండా అవసరమైతే సెలవులు పెట్టి కూడా ప్రైవేట్ వైద్యం చేస్తున్నారు. ఇటువంటి దుస్థితిలో బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల సంఖ్య పెరిగినా వైద్యుల సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతుందనే ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఉన్న వైద్యులు కూడా నామమాత్రంగా సేవలందిస్తున్నారు తప్ప, పూర్తిస్థాయిలో సేవలందించే పరిస్థితి కనపడడం లేదని పలువురు అంటున్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ రోగుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నా వారికి సరైన చికిత్సలు అందించే వసతులు లేకపోవడం, ఉన్న



డయాలసిస్ కేంద్రం ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియని దుస్థితిలో ఉన్నారు. బద్వేలులో డయాలసిస్ కేంద్రం ప్రారంభమైతే చుట్టుప్రక్కల గ్రామస్తులకు, బద్వేలు వాసులకు పెద్ద వరమే అని చెప్పవచ్చు. వేల రూపాయలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మిగిలే అవకాశాలు ఉండడమే కాకుండా డయాలసిస్‌కు ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుంది. ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవతో త్వరగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు కల్పించి సకాలంలో వైద్య సేవలందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ - రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదు

### - పట్టభద్రులు 76.35, ఉపాధ్యాయులు 92.93శాతం నమోదు

### - లింగాలలో స్వల్ప ఘర్షణ వాతావరణం - పులివెందులలో ఓట్లు వినియోగించుకున్న ఎంపీ అవినాష్, ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి

**పులివెందుల, మార్చి 13, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గ పరిధిలో సోమవారం పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. లింగాలలో మినహా మిగిలిన ఏ మండలంలో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా పట్టభద్రులకు సంబంధించి 76.35శాతం పోలింగ్ నమోదు కాగా ఉపాధ్యాయులకు సంబంధించి 92.93శాతంతో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ వ్యాప్తంగా పట్టభద్రులు 11524 మంది ఓటుహక్కు కలిగి ఉండగా వీరిలో పురుషులు 7382, మహిళలు 4142మంది ఉన్నారు. పురుషులలో 5763మంది ఓటు హక్కు వినియోగించుకోగా 3036మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకుని మొత్తం 8799మంది ఓట్లు వేయడంతో 76.35శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం 948మంది ఓటు హక్కు కలిగి ఉండగా 593మంది పురుషులు, 355మంది మహిళలు ఉన్నారు. వీరిలో 545మంది పురుషులు, 336మంది మహిళలు కలిపి మొత్తం 881మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 92.93శాతం పోలింగ్ నమోదైంది. దీంతో గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా చర్యలు చేపట్టింది. ఎన్నికల అధికారులు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందుల పట్టణంలోని 75వ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి 73వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే మాజీమంత్రి వైఎస్ వివేకా బావమరిది నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి 76వ పోలింగ్ కేంద్రంలో, వేంపల్లెలో శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.







ఓటు హక్కు వినియోగించుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి

పులివెందులలోని పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ క్రిష్ణారావు తన సిబ్బందితో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు.

**- పులివెందుల మండలం ః**

పులివెందుల మండలంలో ఎన్నికల అధికారులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిళాపురం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సత్రం), బాలికల జూనియర్ కళాశాలల్లో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి పులివెందుల మండలంలో పురుషులు 2631, మహిళలు 1832 కలిపి మొత్తం 4463 ఓట్లు ఉండగా వీటిలో 2073మంది పురుషులు, 1337మంది మహిళలు కలిపి మొత్తం 3410మంది ఓట్లు వేసి 76.40శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 336మంది పురుషులు, 225మంది మహిళలు కలిపి మొత్తం 561మందికి ఓటు హక్కు ఉండగా వీరిలో 308మంది పురుషులు, 216మంది మహిళలు కలిపి మొత్తం 524మంది ఓటు హక్కు వినియోగించుకుని 93.40శాతం పోలింగ్ నమోదు చేశారు.

**- వేంపల్లె మండలం ః**

వేంపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 1392మంది పురుషులు, 708మంది మహిళలు కలిపి మొత్తం 2100 ఓట్లు ఉండగా వీరిలో 1056మంది పురుషులు, 470మంది మహిళలు కలిపి మొత్తం 1526మంది ఓట్లు వేసి 72.66శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 116మంది పురుషులు, 49మంది మహిళలు కలిపి మొత్తం 165మంది ఓటు హక్కు కలిగి ఉండగా 107మంది పురుషులు, 46మంది మహిళలు కలిపి మొత్తం 153మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 92.73శాతం పోలింగ్ నమోదైంది.

**- సింహాద్రిపురం మండలం ః**

సింహాద్రిపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు (మిగతా IIవ పేజీలో)

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





సదుంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటు వినియోగించుకున్న దశ్యం, బారులుతీరిన దశ్యం

**పీలేరు, మార్చి 13 ప్రభాతవార్త :**

పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలైన పీలేరు, కేవీ.పల్లె, కలకడ, గుర్రంకొండ, కలికిరి, వాల్మీకిపురం లతో పాటు పక్క మండలాలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సదుంలో సైతం పట్టభద్రులకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పట్టభద్రులు ఉదయం నుంచి సాయం త్రం ఎన్నికల సమయం ముగిసేవరకు ఓటువినియోగిం చుకునేందుకు క్యూలో నిలబడి ఎండ సైతం లెక్కచేయ కుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వాల్మీ కిపురంలో చింతల రామచంద్రారెడ్డి, సదుంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలతో పాటు వివిధ పదవులలో ఉన్న రాజకీయ నాయకులు, పట్టభద్రులు, అధికారులు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నట్లు పలువురు తెలిపారు. నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో మదనపల్లె, రాయచోటి సబ్‌డివిజనల్ అధికారుల పర్యవేక్షణలో పీలేరు సీఐ మోహన్‌రెడ్డి, వాల్మీకిపురం ఇన్‌చార్జి సీఐ నాగేంద్ర ల పర్యవేక్షణలో వివిధ స్టేషన్ల ఎస్సైలు పోలీసు సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదేశాలతో మదనపల్లె, రాయచోటి సబ్‌డివిజనల్ అధికారులు ఎంఎస్ మురళి, రంగనాథ్‌ల ఆధ్వర్యంలో ఆరు మండలాల తహశీల్దార్లు , ఎన్నికలను పర్యవేక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తమ కర్తవ్యాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పోలైన ఓట్ల వివరాలు పట్టభద్రుల పోలింగ్ వివరాలు పీలేరు 3148-2046, కలికిరి 1553-1069, కలకడ 1222-780, కేవిపల్లె 952-592 గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాలో కూడా 70 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పోలింగ్ వివరాలు పీలేరు 469-440, కలికిరి 86-83, కలకడ 38-36, కేవి.పల్లె 42-35 , వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలలో 70 శాతం పోలింగ్ నమోదు అయ్యాయని

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

కురబలకోట, మార్చి 13 ప్రభాతవార్త:



ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు కురబలకోట మండలంలో జరిగాయి. పట్టభద్రులు 1274మందికి 967మంది ఓటుహక్కు వినియోగించుకొన్నారు. 75శాతం పోలింగ్ జరిగింది. ఉపాధ్యాయ 37మందికి 32మంది ఓటుహక్కు వినియోగించుకొన్నారు. 86శాతం పోలింగ్ జరిగినట్లు మండల రిటర్నింగ్ అధికారులు భీమేశ్వర్‌రావు తెలిపారు. పట్టభద్రులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రా లకు విచ్చేసి బారులుతీరి తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. మదనపల్లె డివిజన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్‌కేంద్రాల డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. కురబలకోట హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను, సరళిని డిఎస్‌పి పర్యవేక్షించారు. ఆయన వెంట ముదివేడు ఎస్ఐ సుకుమార్ కలరు.

## కలికిరిలో శాసనమండలి ఎన్నికలు ప్రశాంతం

కలికిరి, మార్చి 13 ప్రభాతవార్త :



మండలంలో ప్రభుత్వ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన శాసనమండలి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలో పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మండలంలో 93మంది ఉపాధ్యాయలు ఉండగా 83మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. దీంతో 89.2శాతం పోలింగ్ జరిగింది. మండ లంలో 1554మందికిగానూ 1069 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. దీంతో 68.79 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 8గంటలకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పోలింగ్‌బూతుల వద్ద బారులు తీరారు. గంటల తరబడి క్యూలో నిలబడి తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. పోలింగ్ బూతులు వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి శ్రీధర్ పోలింగ్ బూతులను, ఓటింగ్ సరళిని పరిశీలించారు. డిఎస్‌పి పర్యవేక్షణలో కలికిరి ఎస్ఐ లోకేష్‌రెడ్డి తమ సిబ్బందితో పట్టిష బందోబస్తు ఏర్పాటుచేశారు. బందోబస్తులో ఏఎస్ఐ మనోహరాచారి, హెడ్ కానిస్టేబుల్స్ రఫి, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ - రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదు

(మొదటి పేజీ తరువాయి)



సంబంధించి 732మంది పురుషులు, 377మంది మహిళలు కలిపి మొత్తం 1109మంది ఓటు హక్కు ఉండగా వీరిలో 569మంది పురుషులు, 288మంది మహిళలు కలిపి మొత్తం 857మంది ఓటుహక్కు వినియోగించుకుని 77.33శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 44మంది పురుషులు, 23మంది మహిళలు కలిపి మొత్తం 67మంది ఓటుహక్కు ఉండగా 36మంది పురుషులు, 16మంది మహిళలు కలిపి మొత్తం 52మంది ఓటు హక్కు వినియోగించుకుని 77.61శాతం పోలింగ్ నమోదు చేశారు.

**- లింగాల మండలం :**

లింగాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 538మంది పురుషులు, 295మంది మహిళలు కలిపి మొత్తం 833మందికి ఓటుహక్కు ఉండగా వీరిలో 491మంది పురుషులు, 236మంది మహిళలు కలిపి మొత్తం 727మంది ఓటు హక్కు వినియోగించుకుని 87.33శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 15మంది పురుషులు, 17మంది మహిళలు కలిపి మొత్తం 32మందికి ఓటుహక్కు ఉండగా పూర్తిస్థాయిలో ఓటుహక్కు వినియోగించుకుని 100శాతం పోలింగ్ నమోదు చేశారు. మధ్యాహ్న సమయంలో తెదేపా, వైకాపా వర్గీయుల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. రూరల్ సీఐ మద్దిలేటి ఇరువర్గాలను సద్దుమణిచి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చేశారు.

**- వేముల మండలం :**

వేములలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 724మంది పురుషులు, 344మంది మహిళలు కలిపి మొత్తం 1068మంది ఓటు హక్కు ఉండగా వీరిలో 545మంది పురుషులు, 269మంది మహిళలు కలిపి మొత్తం 814మంది ఓటుహక్కు వినియోగించుకుని 76.22శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 30మంది పురుషులు, 07మంది మహిళలు కలిపి మొత్తం 37మంది ఓటుహక్కు ఉండగా 30మంది పురుషులు, 06మంది మహిళలు కలిపి మొత్తం 36మంది ఓటు హక్కు వినియోగించుకుని 97.30శాతం పోలింగ్ నమోదు చేశారు.

**-తొండూరు మండలం :**

తొండూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 611మంది పురుషులు, 309మంది మహిళలు కలిపి మొత్తం 920మంది ఓటు హక్కు ఉండగా వీరిలో 489మంది పురుషులు, 207మంది మహిళలు కలిపి మొత్తం 696మంది ఓటుహక్కు వినియోగించుకుని 75.65శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 29మంది పురుషులు, 21మంది మహిళలు కలిపి మొత్తం 50మంది ఓటుహక్కు ఉండగా 28మంది పురుషులు, 21మంది మహిళలు కలిపి మొత్తం 49మంది ఓటు హక్కు వినియోగించుకుని 98శాతం పోలింగ్ నమోదు చేశారు.

**- చక్రాయపేట మండలం :**

చక్రాయపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 754మంది పురుషులు, 277మంది మహిళలు కలిపి మొత్తం 1031మంది ఓటు హక్కు ఉండగా వీరిలో 540మంది పురుషులు, 229మంది మహిళలు కలిపి మొత్తం 769మంది ఓటుహక్కు వినియోగించుకుని 74.59శాతం పోలింగ్ నమోదు చేశారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 23మంది పురుషులు, 13మంది మహిళలు కలిపి మొత్తం 36మంది ఓటుహక్కు ఉండగా 22మంది పురుషులు, 13మంది మహిళలు కలిపి మొత్తం 35మంది ఓటు హక్కు వినియోగించుకుని 97.22శాతం పోలింగ్ నమోదు చేశారు.

## డెకరేషన్ అవగాహన ఒప్పందానికి 22న వేలం

**- సంవత్సరం పాటు కాల పరిమితి**

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వెల్లడి**

కడప క్రైం, మార్చి 13, ప్రభాతవార్త:



నగరంలోని జిల్లా పోలీసు కార్యా లయం ప్రాంగణంలో పోలీసు సంక్షేమం లో భాగంగా నిర్మించిన ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో జరిగే ఫంక్షన్స్‌కు అలంకరణ చేయుట కొరకు డికరేటర్లకు ఈనెల 22న ప్రత్యక్ష వేలం పాట నిర్వ హించ నున్నట్లు జిల్లా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి నెల 31 వరకు అవగాహన ఒప్పందం కొరకు 22న ఉదయం 10 గంటలకు ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో నిర్వ హించనున్న ప్రత్యక్ష వేలంలో ఆసక్తి కలిగిన డికరేటర్లు పాల్గొనవచ్చని ఎస్పీ తెలిపారు.

## ముస్లిం ప్రతినిధులతో సీఎం సమావేశం

కడప ఏడురోడ్లు, మార్చి 13, ప్రభాతవార్త:



అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ముస్లిం మత పెద్దలతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మూడు గంటల పాటు సమావేశమయ్యారు. సీఎం ఇంత సమయం కేటాయించడం సాధారణ విషయం కాదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. చట్ట సభల్లో ముస్లిం మైనార్టీలకు రాజకీయ పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే. చంద్రబాబు ఎప్పుడూ మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. అన్ని రంగాల్లో వారికి మా గురువులు కొన్ని సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లారు. అన్ని శాఖలను సీఎం జగన్ నిశితంగా విన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే సీఎంఓ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు చేశారు. మా మైనార్టీ వర్గాల తరుపున సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ స్వాధీనం

మైదుకూరు మార్చి 13, ప్రభాతవార్త



మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జివి సత్రం సమీపాన అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ సీఐ రెడ్డప్ప తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. సీఐ ఇచ్చిన వివరాల ప్రకారము సోమవారం తెల్ల వారుజామున గం 2:30 నిముషా లకు మైదుకూరు చుట్టు పక్కల గ్రామాలలో సేకరించిన రేషన్ బియ్యాన్ని మైదుకూరు నుండి కృష్ణపట్నంకు లారీలో తరలిస్తుండగా సీఐ పట్టుకుని అక్రమ రేషన్ బియ్యాన్ని, బియ్యం తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకొని మైదుకూరు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ లారీలో సుమారు 600 బస్తాల రేషన్ బియ్యం (బరువు 30టన్నుల) ను స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 27 లక్షల 95వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ లారీని అనుసరిస్తున్న కారును కూడా స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి నట్లు తెలిపారు. వీటితో పాటు పసల మునయ్య, మాచునూరు సుధీర్, తుపాకుల పవన్ కళ్యాణ్, ఎం.సుధాకర్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులదే విజయం

**- అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం**

**- టీడీపీ నాయకులు చమర్థి జగన్‌మోహన్‌రాజు**

సిద్దవటం, మార్చి 13, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులే విజయం సాధిస్తారని టీడీపీ నాయకులు చమర్థి జగన్‌మోహన్‌రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించేది పరిపాలించమని అని పెత్తనం చేయమని కాదని విమర్శించారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి బూతులో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనబడుతోందన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రూ.2వేలు నిరుద్యోగ భృతి ఇచ్చేదని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి తీసేసిందన్నారు. ఇప్పటికే అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత కనబడుతోందని తెలిపారు. అధికార పార్టీ నాయకులకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఇంకేమీ తెలియడం లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతారని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి, అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. కార్య క్రమంలో కొమరా నరసయ్య, లక్ష్మీనారాయణ, చలమయ్య యాదవ్, గాలి సుబ్బయ్య, చంద్ర, అయ్యప్ప, మురళీ నాయుడు పాల్గొన్నారు.

## సాఫీగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు

రాజుపాళెం,మార్చి13,ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం జరిగిన ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలు సజావుగా సాఫీగా ముగిసినవి. ఉపాధ్యాయులు 35 మందికి 34 మంది ఓటుహక్కును వినియోగించుకోగా ఒక్క ఓటు డబుల్ ఎంట్రీగా గుర్తించారు.పట్టభద్రులు 1092 మందికి గాను 783 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు 100 శాతం,పట్టభద్రులు 72శాతం ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద యస్.ఐ రాజగోపాల్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను అడిషనల్ యస్‌పిలు ప్రేరణకుమార్,కుషార్‌దూడి లు ఇతర పోలీసు అధికారులు ఓటింగ్‌కేంద్రాలను పరిశీలించి,ఓటర్లకు డబ్బులు పంపిణీ విషయం గురించి పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అసిస్టంట్ రిటర్నింగ్ అధికారి తాసిల్దార్ ఇంద్రాణీ, యంపిడిఓ సయ్యద్‌హుస్సేన్‌షా,డి.టి సాయిలు తమ సిబ బందితో పర్యవేక్షణ నిర్వహించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి,టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల వైస్.ఎం.పి.పి వెలవలి నారాయణరెడ్డి, గొర్రెశ్రీనులు ఎన్నికల కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోలింగ్‌ను పరిశీలించిన ఏఎస్పీ**

బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :



పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బద్వేలులో ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయగా వీటిలో 7 పోలింగ్ కేంద్రాలు ఉపాధ్యాయులకు, 10 పోలింగ్ కేంద్రాలు పట్టభద్రులకు ఏర్పాటు చేశారు. వీటిలో బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ళ మేజర్ మండలాలు కావడంతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ బూత్‌లను ఏఎస్పీ పూజిత పరిశీలించారు. బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు బాలుర ఉన్నత పాఠశాల వద్ద, రూరల్ సీఐ హనుమంత్ నాయక్ ఫాతిమా స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద పర్యవేక్షించారు. ఎస్ఐలు వెంకటరమణ, శ్రీకాంత్, చంద్రశేఖర్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఓటరును పరిశీలించారు. అలాగే సెల్ ఫోన్లు, ఇతర వస్తువులు పోలింగ్ బూత్‌లోకి వెళ్ళకుండా బయటనే పోలీసులు వాటిని తీసుకొని ఓటు వేసేందుకు ఓటర్లను లోపలికి అనుమతించారు. పోలింగ్ బూత్ పరిధిలో ఎవరేగానీ ఉండకుండా ఉండేందుకు పోలీసులు నిఘా ఉంచారు. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు పూర్తి కావలసి ఉన్నప్పటికీ 7 గంటలు అయినప్పటికి కూడా పూర్తి కాలేదు. మధ్యాహ్నం నుండి పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం కొద్దిగా నెమ్మదిగా పోలింగ్ సాగినా మధ్యాహ్నం నుండి ఓటర్ల సరళి పెరిగింది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు.

**మండలాల వారీగా పోలింగ్ వివరాలు :**

ఎమ్మెల్సీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఓటును వినియోగించుకున్న వారి శాతం బద్వేలు మండలంలో పట్టభద్రులు 2100 మంది ఉండగా 1541 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, 198 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 185 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోపవరం మండలంలో పట్టభద్రులు 2186 మంది ఉండగా 1541 మంది, ఉపాధ్యాయులు 207 మంది ఉండగా 186 మంది, అట్లూరు మండలంలో 606 పట్టభద్రులు ఉండగా వీరిలో 393 మంది, 13 మంది ఉపాధ్యాయులు ఉండగా 13 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, పోరుమామిళ్ళ మండలంలో 1459 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోగా, 238 మంది ఉపాధ్యాయులు ఉండగా 217 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాశినాయన మండలంలో 771 మంది పట్టభద్రులు ఉండగా 534 మంది, 40 మంది ఉపాధ్యాయులు ఉండగా 39 మంది, కలసపాడులో 857 మంది పట్టభద్రులు ఉండగా 609 మంది, 50 మంది ఉపాధ్యాయులు ఉండగా 49 మంది ఉపాధ్యాయులు, బి.కోడూరు మండలంలో 488 మంది పట్టభద్రులు ఉండగా 366 మంది, ఉపాధ్యాయులు 27 మంది ఉండగా 24 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బిజేపి రాష్ట్ర నాయకులు

బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :



పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బాలుర ఉన్నత పాఠశాలలో బిజేపి రాష్ట్ర నాయకులు బొమ్మన సుబ్బరాయుడు, బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన విజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితో పాటు మరి కొంత మంది బిజేపి నాయకులు ఓటు హక్కును వినియోగించుకొని ఓటర్ల సరళిని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా తరలివచ్చారని, ఓటర్లలో అవగాహన పెరిగిందని వారు అన్నారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన జగన్‌మెహన్‌రాజు

ఒంటిమిట్ట మార్చి 13 ప్రభాతవార్త:



రాజంపేట టిడిపీ సీనియర్ నాయకుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఒంటిమిట్టలో జరిగిన గ్రాడ్యేయెట్, టీచర్స్ ఎన్నికల సరళిని పరిశీలించారు. ఆయనతో పాటు రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య కూడా పోలింగ్ సరళని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదికార పార్టీ డబ్బు విచ్చు విడిగా పంఫిణి చేసి ఆదికార దుర్వినియెగానికి పాల్పడిందని అన్నరు. ఆదికార పార్టీ ఎంత దుర్వినియోగానికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు హరి నాథ్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, బోగా శంకరయ్య, శ్రీహరి, శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రాయచోటి రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:



రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం కాటినేనివాండ్లపల్లెలో భూ వివాదానికి సంబంధించి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో మెరుగు వెంకట చలపతి, కదిరప్పలపై కత్తులు, కర్రలతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించిన కాటినేని చిన్నప్ప, అక్కు మల్లమ్మరెడ్డి, శేఖర్లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్), న్యూ డెమోక్రటిసీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన రైతు కూలీ సంఘం నాయకులతో కలిసి దాడి సమస్యకు కారణమైన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరం గ్రామం కాటినేని వాండ్లపల్లె ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో కాటినేని చిన్నప్ప, కాటినేని అక్కుమల్లమ్మతో పాటు మొత్తం 11 మంది కత్తులు, కర్రలతో పథకం ప్రకారం తీవ్రంగా గాయపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్యులు రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం మానుకోవాలన్నారు. తీవ్రంగా గాయపడిన అఖిల భారత రైతు కూలీ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మెరుగు వెంకట చలపతి, అతని తండ్రి కదిరప్పలకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. తక్షణమే దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పూసపాటి రమణ, పెద్ది నాయుడు, రఘునాథ్, రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కోటలో సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

పీలేరు, మార్చి 13 ప్రభాతవార్తః

గండబోయనిపల్లె గ్రామ కస్పాలో నూతనంగా నిర్మించిన ఆలయం కోటలో సత్యమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించారు. ఈవిగ్రహ ప్రతిష్టలో శాసన సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలపై ఓటర్ల చూపు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 13 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్న వైనాన్ని గుర్తించిన ఓటర్లు వైసిపి బలపరుస్తున్న అభ్యర్థులదే గెలుపు ఖాయమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్ నందు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటర్ల ఎన్నికల కోలాహలం జరిగింది. అయితే ఈ సందర్భంలో రైల్వేకోడూరు పట్టణానికి చెందిన ఓటర్ల నాడి ఏవిధంగా పనిచేసిందో అర్థం కాని స్థితిలో అధికార, విపక్షాలకు అంతుబట్టడంలేదని రాజకీయ విశ్లేషకుల వాదన. ఓటు వేసి వచ్చిన ఓటర్లు ఎవరికి వేశారని అధికారపార్టీకి చెందిన ప్రముఖులు అడుగ్గా ఓటు ఒక రహస్యమని చెప్పకనే చెప్పి రహస్య ఓటును గుర్తించలేని వైనంగా కోడూరు పట్టణంలో పలువురు రాజకీయ విశ్లేషకులు ఓటర్ల నాడిని పసిగట్టలేక పోతున్నారు. స్థానిక హెచ్ఎంఎం హైస్కూల్లో ఓట్లు వేయడానికి పురుషులతో పాటు మహిళలు కూడా పోటీపడి ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్‌లో నిలబడి తమ ఓటును వేసుకొన్నారు. అయితే అధికారపార్టీవారు తమ పార్టీకి వేసి ఉంటారా అని వారు ఊహల్లో ఉండగా విపక్షాలు మాత్రం సామాజిక వర్గానికి చెందిన ఒకవర్గం పక్కాగా తెలుగుదేశంపార్టీకే మద్దతు ఇచ్చినట్లు అనుమానాలు కూడా రేకెత్తిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి రైల్వేకోడూరు పట్టణంలో ఓటర్ల నాడి నిశ్శబ్ద విప్లవంగా సాగిపోయిందని కొంతమంది పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికి ముఖ్యమంత్రి వైఎస్ జగమోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధికా? ప్రభుత్వాన్ని గద్దె దించాలా? అనే ఉద్దేశంతో ఓట్లు వేశారా అన్న అనుమానాలను మండలంలోని పలువురు విశ్లేషణాత్మక యువకులు చర్చించుకొంటున్నారు. ఎట్టకేలకు అధికార పార్టీకి చెందిన ముఖ్యనేతలు పాల్గొన్న ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పూర్తిస్థాయిలో ఓటింగ్ శాతాన్ని ఎక్కువ పెంచాలనే ఉద్ధేశ్యంతో ఎవరికి వారుగా ఓటింగ్ శాతంలో పోటీ పడుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

మైదుకూరు మార్చి 13, ప్రభాతవార్త

కడప-కర్నూలు-అనం తపురం జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాం తంగా ముగిశాయి. మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2,138 పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అలాగే 277 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు 2,933 ఓట్లు ఉండగా 2,138 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు296 ఉండగా అందులో 277 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ అధికారి తెలిపారు.

## బి.కొత్తకోటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

బి.కొత్తకోట, మార్చి 13, ప్రభాతవార్త:



బి.కొత్తకోటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. బి.కొత్త కోట తహసీల్దారు దనుంజ యులు పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పర్యవేక్షించిన మదనపల్లి రూరల్ సీఐ శివాంజనేయులు, ఎస్సై రామమోహన్‌తో పాటు పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు బి.కొత్తకోటలో మొత్తం ఓట్లు 68 మంది ఉండగా అందులో 62 ఓట్లు పోలయ్యాయి. పట్ట భద్రులు క్యూలైన్‌లో నిలుచుకొని ఓటు అవకాశం వినియోగించుకున్నారు. దాదాపు 73శాతం పోలింగ్ జరిగింది. బి.కొత్తకోటలో పట్టభద్రుల మొత్తం ఓట్లు 1342కు గాను 975 ఓట్లు పోలయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల తీరు అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్, బి.కొత్తకోట ఎస్సై రామమోహన్‌తో కలిసి పర్యవేక్షించారు.

## ఎన్నికలు సజావుగా జరిగాయి

కడప కార్పొరేషన్, మార్చి 13, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికలు కడప నియోజక వర్గంలో ప్రశాంతంగా, సజావుగా జరిగాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయ కులు ఎస్.బి.అహ్మద్ బాషా అన్నారు. సోమవారం కడప బూత్ ఉర్దూ బాయ్స్ స్కూలులో 30వ పోలింగ్ బూతులో అహ్మద్ బాషా, ఎమ్మెల్సీ ఓట్లు వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షఫీ, డిష్ జిలానీ పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు

బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిం దరెడ్డితో పాటు, వైసీపీ యువ నాయకులు ఆదిత్యా రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, రాచపూడి సాయికృష్ణ, 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమ, 2వ వార్డు కౌన్సిలర్ బి.వరలక్ష్మి, అనిల్ కుమార్ రాజుతో పాటు పలువురు వైసీపీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కను వినియోగించుకున్నారు. అనంతరం ఓటర్ల సరళిని వారు పరిశీలించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎలాంటి సంఘ టనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి అడుగడుగునా పోలీ సులు విధులు నిర్వహిస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవడం పై సంతృప్తి వ్యక్తం చేశారు.

## 18న శ్రీవారి కళ్యాణ మహోత్సవం

బద్వేలు అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త :

నెల్లూరు రోడ్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18వ తారీఖున శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని శనివారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుందని దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ దైవం, వైకుంఠ వాసుడు శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం పురస్కరించుకొని శనివారం ఉదయం 10-30 గంటలకు శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తాదులందరూ విరివిరిగా పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. అనంతరం రామన బోయిన పుల్లయ్య, సతీమణి కృష్ణమ్మ, కుమారుడు మురళి, సతీమణి సునీత కుటుంబ సభ్యుల సహకారంతో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## ఎమ్మెల్సీఎన్నికలు శ్రాంతం

పెద్దమండ్యం మార్చి 13 ప్రభాతవార్త



సోమవారం జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ల ఎన్నికలు సజావు గా ఎలాంటి సంఘటనలు జరగకుడా ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రులు 728 మంది ఉండగా అందులో 547 మంది, టీచర్ల ఎమ్మెల్సీలో 13మందికి 13 మంది ఓటుహక్కును వినియోగించుకుని వందశాతం నమోదు చేశారు. పట్టభద్రులు 75శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐసాధిక్అలి, ఎస్ఐ వెంకటేశ్వర్లు కట్టుదిట్టంగా భద్రతాఏర్పాట్లు చేశారు. సమయం 4గంటలు దాటినా ఓటర్లు క్యూలో ఉండడంతో 5గంటలకు పోలింగ్ పూర్తి అయ్యింది.

## కాంగ్రెస్ పార్టీని వీడను

### పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్



**మదనపల్లె, మార్చి 13 ప్రభాతవార్త :** ఎన్నిపార్టీలు వచ్చినా దేశానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని మదనపల్లె పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ప్రకటించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిపై ప్రజల్లోకి తీసు కెలుతా మన్నారు. దేశానికి దశ, దిశ నిర్దేశం చేసేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమే అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మదనపల్లె నియోజకవర్గంలో షాజహాన్‌బాషా ఎమ్మెల్యేగా పని చేసిన సమయంలో అభివృద్ధి చెందిందని, ఆయనై ఎనలేని గౌరవం ఉందని తెలిపారు. అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా వెంట నడవలేక పోతున్నందున భాదగా ఉన్నా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

రామసముద్రం, మార్చి 13 ప్రభాతవార్త:



మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మదనపల్లె డిఎస్పి కేశప్ప, పుంగనూరు సిఐ మురళీక్రిష్ణ, ఎస్ఐ రవీంద్రబాబు పర్యవేక్షణ చేపట్టారు. పోలింగ్ కేంద్రాల ముందున్న దుకాణాలు మూయించారు. ఓటర్లను తప్పా ఎవరిని లోనికి అనుమతించలేదు. నడవలేని వృద్దులను సైతం పోలీసులు సాయంతో పోలింగ్ వద్దకు తీసుకెళ్లారు. ఉదయం 8గంటలకే పోలింగ్ ప్రారంభం అయ్యింది. పట్టభధ్రుల బూతుకు ఓటర్లు బారులు తీరారు. పట్టభధ్రుల ఓటర్లు మొత్తం 1019 మందికి గానూ 756మంది, ఉపాధ్యాయుల ఓటర్లరు మొత్తం 20మందికి గానూ 18మంది ఓటుహక్కును వినియోగించుకొన్నారు. ఎస్ఐ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

## నిమ్మనపల్లెలో ప్రశాంతంగా పోలింగ్

నిమ్మనపల్లె, మార్చి 13 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసినట్లు ఎన్నికల అధికారులు మురళి మోహన్, ధనాంజనేయులు తెలిపారు. పట్టభధ్రుల ఎన్నికల్లో 707మందికిగానూ 493మంది ఓటుహక్కు వినియోగించుకోగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 5మందికి 5మంది ఓటుహక్కు వినియోగించుకొన్నారు. ఈ ఎన్నికలను డిఎస్పి కేశప్ప పరిశీలించగా మాజీ ఎమ్మెల్యే దొమ్మల పాటి రమేష్ నిమ్మనపల్లెలో కార్యకర్తలతో ఎన్నికల సరళని పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఫాతిమాబీ భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

## బస్టాండులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



**నిమ్మనపల్లె, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బస్టాండు ప్రాంతంలో సోమవారం వారపుసంత కార ణం గా రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రం గా ఉంది. అధికారులు, ప్రజా ప్రతి నిధులు చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి నూతనంగా ఆర్టీసి బస్టాండును ఏర్పాటు చేయాలని పులువురు కోరుతున్నారు.

## గుర్రంకొండలో ఎన్నికలు ప్రశాంతం

గుర్రంకొండ, మార్చి 13 ప్రభాతవార్త:

పట్టభధ్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ గుర్రంకొండలో సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. పట్టభధ్రుల ఓట్లు 1310కుగానూ 866 పోల్ అయ్యాయి. ఉపాధ్యాయ ఓట్లు 50కి 47పాల్ అయ్యాయి. ఈ ఎన్నికల జరిగే ప్రక్రియను రాయచోటి డిఎస్పి శ్రీధర్, తహశీల్దార్, ఎస్ఐ దిలీఫ్‌కుమార్‌లు ఓట్లు సరళిని పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో కర్నాటక వాసి మృతి

మదనపల్లెక్రైం, మార్చి 13 ప్రభాతవార్త :



పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నాటకకు చెందిన వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కర్నాటక రాష్ట్రం తుముకూరు తాలూకా పర్తిహళ్ళికి చెందిన హను మంతప్ప కుమారుడు రవిచంద్ర(28) కొంతకాలంగా మదనపల్లెలో కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగించేవాడు. సోమవారం ఉదయం ఎన్‌టి ఆర్ సర్కిల్ సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నడిచుకొంటూ వెలుతు రోడ్డు దాటుతుండగా నీరుగట్టువారిపల్లె నుంచి పట్టణంలోకి వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రవిచంద్ర అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకొన్న వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని జేబులో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా మృతులు కర్నాటకకు చెందిన రవి చంద్రా గా గుర్తించారు. దీంతో కుటుంబసభ్యులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కలికిరి, మార్చి 13 ప్రభాతవార్త :



కలికిరి-వీలేరులోని ప్రాజెక్టు వద్ద సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. సుమారు 35-45ఏళ్ళ లోపు వయస్సు గలవానిగా ఉన్నారని తెల్లని షర్టు, నల్ల ప్యాంటు ధరంచి ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. మృతుని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని హెడ్‌కానిస్టేబల్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

## కరాటే పోటీల్లో ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, మార్చి 13 ప్రభాతవార్త:



రెండురోజుల క్రితం గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో వాసవీ గ్రౌండ్‌లో 35 వ ఇంటర్ స్టేట్ కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలకు మదనపల్లెలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారు. ఈ పోటీలకు సుమారు 2500మందినుంచి 3వేల వరకు విద్యార్థులు పాల్గొనగా, మదనపల్లె ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన అండర్-14కేటగిరిలో 9మంది విద్యార్థులు వీరిలో బంగారు పథకాలు సాదించిన వారు మహేష్, జస్వంత్, కుందన్, షహబాజ్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, వరుణ్, సిల్వర్ పథకాలు సాధించిన వారు యోగానంద, శశాంక్ కటా, కుమితే విభాగంలో పథకాలు సాధించడం జరిగింది. పతకాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీదేవి, కరాటే మాస్టర్ డాక్టర్ డి.సదాశివ, ఉపాద్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

## 6 ఎర్రచందనం దుంగలు...కారు స్వాధీనం



**పీలేరు, మార్చి 13 ప్రభాతవార్త:** డీఎఫ్ఓ కిరణ్ సంచారదళ నిఘా విభాగం వారి ఆదేశాల మేరకు ఎఫ్ఆర్ఓ వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరు గ్రామంలో కలికిరి- కందూరు మార్గంలో కందూరు వంక వద్ద కాపుకాస్తుండగా ఉదయం 6.30గంటల ప్రాంతంలో కారు వేగంగా రావడం చూసి ఆపే ప్రయత్నం చేయగా యూనిఫామ్‌లో ఉన్న మమ్మల్ని చూసి వేగం పెంచి కొంతదూరంవెల్లి వాహనం ఆపి పారిపోతుండగా ఒకరిని పట్టుకున్నామన్నారు. పట్టుబడిన వ్యక్తిని విచారించగా తమిళ నాడు రాష్టం మూలనూరుగ్రామంగా తెలిపారు. మిగిలినవారి వివరాలు రమేష్, సురేష్,గణేష్,కష్ణ, రాము కారు డ్రైవరు అని తెలిపారు. కారును పరిశీలించగా అందులో 6 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గురించాము. కారుతో సహా ఎర్ర చందనం సుమారు రూ.10లక్షలు, ఎర్రచందనం 175 కేజీల బరువు 6 ఎర్ర చందనం దుంగలతో పాటు ఒక వ్యక్తిని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. ఈదాడిలో ఫారెస్టు సిబ్బంది ప్రతాప్, చరణ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కలకడ, మార్చి 13 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కలకడ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు రాజు వీధిలో నివాసం ఉంటున్న ఖాదర్‌వలి(47) అతను 12వ తేదీ ఆదివారం తన ద్విచక్రవాహనం ఏపీ04 5051 నెంబరు గల వాహనంలో రాయచోటి వైపు వెళుతుండగా నెల్లూరు ఇందిరానగర్ వసంత పురంలో నివాసం ఉన్న చిన్నప్పదేవన్ వ్యక్తి టీఎన్23 డీసీ 1333 నెంబరు గల కారులో వచ్చి ఢీకొనడంతో ఖాదర్‌వల్లి రోడ్డుపై పడి తలకు కుడికాలు, భుజానికి తీవ్రగాయాలైయ్యాయి. సమాచారం తెలిసిన దేవళంపేటలో నివాసం ఉంటున్న అతని బావమరిది షజిల్ సంఘటనా స్థలానికి చేరకుని ఖాదర్‌వల్లిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సూచనలు మేరకు ఖాదర్‌వల్లిని తిరుపతి రూయాకు తరలించి చికిత్స చేయిస్తుండగా ఖాదర్‌వల్లి మతిచెందాడని తెలిపారు. ప్రమాదానికి కారణమైన చిన్నప్పదేవన్, అతని డ్రైవరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తిప్పేస్వామి తెలిపారు.

## పిటీఎంలో ప్రశాంతంగా ఎన్నికలు

పెద్దతిప్ప సముద్రం, మార్చి 13, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పిటిఎంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాం తంగా ముగిసింది. అయితే ఎన్నికల సందర్భంగా పకడ్బందీగా ఏర్పా ట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్దకు పార్టీలకి అతీతంగా ఓటు వేసే వారిని తప్ప ఇతరులకు ఎవ్వరిని అనుమతిం చకుండా మదనపల్లి సీఐ శివాంజనేయులు. ఏఎస్పి రాజ్‌కమల్. స్థానిక ఎస్ఐ మధురామ చంద్రు డు. పోలింగ్ కేంద్రాల వద్ద పరవేక్షణ చేశారు. పోలింగ్ జరిగే కేంద్రాల ముందు వివిధ దుకాణాలను మూయించారు. ఓటు వేయ డానికి వచ్చిన నడవలేని వృద్దులను సైతం స్థానిక ఎస్ఐ మధురామ చంద్రుడు పోలీస్ సిబ్బంది కలిసి వీరి సహాయంతో పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లారు తప్ప ఓటర్ల బంధువులను లోనికి అనుమతించలేదు. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగానే పట్ట భద్రుల బూత్ కు ఓటర్లు ఓటు వేసేకి సిద్ధమయ్యారు. పట్టభద్రులు: మొత్తం మంది 1023 మందికి గాను 722 ఓట్లు పోలయ్యాయి. 70.64 శాతం ఉపాధ్యాయ ఓట్లు మొత్తం 29 ఓట్లు గాను 24 పోలయ్యాయి. 82.75 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



**పెండ్లిమర్రి, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రులలో 1161కి గాను 858మంది ఓట్లు వేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 28కి గాను 28 మంది ఓట్లు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఓటర్లకు తాగునీరు, ఓఆర్ఎస్, వాటిని ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూశారు.

## సాఫీగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు

రాజుపాళెం,మార్చి13,ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం జరిగిన ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలు సజావుగా సాఫీగా ముగిసినవి. ఉపాధ్యాయులు 35 మందికి 34 మంది ఓటుహక్కును వినియోగించుకోగా ఒక్క ఓటు డబుల్ ఎంట్రీగా గుర్తించారు.పట్టభద్రులు 1092 మందికి గాను 783 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు 100 శాతం,పట్టభద్రులు 72శాతం ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద యస్.ఐ రాజగోపాల్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను అడిషనల్ యస్‌పిలు ప్రేరణకుమార్,కుషార్‌దూడి లు ఇతర పోలీసు అధికారులు ఓటింగ్‌కేంద్రాలను పరిశీలించి,ఓటర్లకు డబ్బులు పంపిణీ విషయం గురించి పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అసిస్టంట్ రిటర్నింగ్ అధికారి తాసిల్దార్ ఇంద్రాణీ, యంపిడిఓ సయ్యద్‌హున్నీషా,డి.టి సాయిలు తమ సిబ ందితో పర్యవేక్షణ నిర్వహించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఓంటేరు శ్రీనివాసులరెడ్డి,టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల వైస్.ఎం.పి.పి వెలవలి నారాయణరెడ్డి, గొర్రెశ్రీనులు ఎన్నికల కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**లక్కిరెడ్డిపల్లె, మార్చి 13, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓట్లు 747 గాను 583 ఓట్లు పోల్ కాగా 79శాతం పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 46కు గాను 45 ఓట్లు 99శాతం పోలయ్యాయని ఎన్నికల అధికారి నరసింహులు తెలి పారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఐ వర ప్రసాద్, ఎస్సై వినోద్‌కుమార్ ఆద్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిం చారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేశారు. ఎవరైనా అవాంఛనీయ సంఘ టనలకు పాల్పడితే వెంటనే చర్యలు చేపట్టాలని సీఐ వరప్రసాద్, ఎస్సై వినోద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఏది ఏమైనా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

జమ్మలమడుగు, మార్చి 13, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని పీఆర్ హైస్కూలు కళాశాలలో ప్రశాం తంగా సోమవారం జరిగాయి. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండీ ఎస్పీ నాగరాజు, అర్బన్ సీఐ సదాశివయ్య, ఎస్సైలు, పోలీసులు ముందస్తు జాగ్రత్తలు పాటించి ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కున్నారు. 3309కి గాను 2523 ఓట్లు పోలయ్యాయి. 76.24 శాతం పోలైనట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి 96 శాతం పోలయ్యాయి.

## చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ చెదురు మొదలు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో మొత్తం నాలుగు పోలింగ్ కేంద్రాలు 16 పోలింగ్ బూతులు అధికారులు ఏర్పాటు చేశారు. వసం తపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఎద్దుల సుబ్బమ్మ బాలికోన్నత పాఠ శాల, రమణ మహర్షి ఉన్నత పాఠశాల కొసెట్టి మున్సిపల్ ఉన్నత పాఠశాలలను పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు ప్రొద్దుటూరు మండల పరిధిలో ఉపాధ్యాయులు 1234 పట్టభద్రులు 13844 మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో 1120 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు ఎమ్మెల్సీ ఎన్నికలలో 9376 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో 90.76శాతం పట్టభద్రుల ఎమ్మెల్సీలో 67.73శాతంగా నమోదయింది. పోలింగ్ ప్రారం భం నుండి చివరి సమయం దాకా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి ఉండడం విశేషం. రమణ మహర్షి ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం సమీపంలో డబ్బులు పంచుతున్నారన్న కారణంతో టిడిపి నాయకులు అక్కడికి చేరుకున్నారు. గమనించిన మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులు చేరుకోవడం సరికాదని అభ్యం తరం వ్యక్తం చేస్తూ పోలీసులతో వాగ్వివాదానికి దిగడంతో కొద్ది పాటి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ప్రొద్దుటూరు పోలింగ్ ప్రాంతాలలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దు టూరు అసిస్టెంట్ ఎస్పీ ప్రేరణకుమార్ హుటాహుటిన అక్కడికి చేరు కొని రెండు వర్గాలను చెదరగొట్టడంతో ఉద్రిక్తత సద్దు మణిగింది. పట్ట ణంలోని మిగిలిన ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. సమ యం లేక చాలా మంది ఓటర్లు వెనక్కు తిరిగి వెళ్లడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకతనే మాకు లభిస్తుందని టిడిపి వారు చెబుతుంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని చెబుతుండడం విశేషం. పట్టణంలో పోలీసులు పట్టిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గిడుగు రుద్రరాజు అరెస్టు అన్యాయం

### - నీలి శ్రీనివాసరావు



**కడప వైద్యవిభాగం, మార్చి 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సోమవారం ఆదాని అక్రమ వ్యాపారాలపై నిరసిస్తూ రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు వినతిపత్రం ఇవ్వాలని బయలుదేరిన సమయంలో పోలీసులు వారిని విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దనే వెళ్ల నీయకుండా అరెస్టు చేయడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని గ్రూపులలో పెట్టుబడులను ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తు న్నదని, హిండెన్‌బర్గ్ రిపోర్టు ప్రకారం ఆదాని గ్రూపు కంపెనీలు డొల్ల కంపెనీలని విషద మవుతున్నదని అలాంటిప్పుడు ఆదాని గ్రూప్ కంపెనీలలో కేంద్రం ఏ విధంగా పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహిస్తుందో తెలపాలన్నారు. దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని గవర్నర్‌ను కోరడానికి బయలు దేరిన కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఆదానీ గ్రూపులలో పెట్టుబుడులను విరమించుకోవాలని ఆదాని ఆర్థిక లావాదేవీలపై విచారణ చేపట్టడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామన్నారు.

## పుల్లంపేటలో పోలింగ్‌శాతం 73.75 శాతం

పుల్లంపేట, మార్చి 13 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో ఎమ్మెల్సి ఎన్నికల్లో పోలింగ్‌స్టేషన్ 94 నుంచి గ్రాడ్యుయేట్‌లు 73.75 శాతం, ఉపాధ్యాయులు 94.98 శాతంగా నమోదు అయినట్లు తహశిల్దారకు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులకు గాను మొత్తం 89 ఓట్లు ఉండగా పురుషులు 63 మంది, మహిళలు 21 మందికి కలిపి 84 మంది ఉపాధ్యాయులు ఓటుహక్కు వినియోగించుకొన్నారు. అలాగే పట్టభద్రుల నుంచి మొత్తం ఓట్లు 922 ఓట్లు కాగా అందులో పురుషులు 440, మహిళలు 239 మంది ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తంమీద మండలంలో చిన్న చిన్న వివాదాలు మినహాయించి పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. పుల్లంపేట ఎస్ఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు కార్యక్రమాన్ని కొంత కఠినంగా నిర్వహించారు. పోలింగ్ బూత్ పరిసరాల నుంచి ఇటు 3, అటు 3 మీటర్లు మెయిన్‌రోడ్డులోని హద్దులు ఏర్పరిచి పోలింగ్ బూత్‌లోకి ఎవరిని అనుమతించకుండా కేవలం ఓటర్లను మాత్రమే అనుమతిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంలో తమవంతు పాత్ర పోషించారు.

### అడ్వకేట్ ఛాలెంజ్ ఓటు



అడ్వకేట్ మూరి గోవర్ధన్‌రెడ్డి సాయంత్రం ఎన్నికలు ముగిసే సమయానికి ఓటు వేయడానికి రాగా ఆయన ఓటును ఎవరో వేసి ఉండడంతో ఆయన అధికారులపై మండిపడి ఛాలెంజ్ ఓటును వేయడం జరిగిందని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అడ్వకేట్ అయిన గోవర్ధన్‌రెడ్డి అధికారులతో గట్టిగా మాట్లాడి తన ఓటును ఎవరో ఎలా వేస్తారో నా ఓటు తాను వేసుకోవాల్సిందేనని పట్టుబట్టడంతో విధిలేని పరిస్థితిలో సంబంధిత అధికారులు ఛాలెంజ్ ఓటుకు అనుమతి ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. అయితే అడ్వకేట్‌కు సంబంధించిన ఓటే ఎవరో వేశారంటే మిగిలిన ఓట్ల పరిస్థితి ఏమిటనేది ఈ సెంటర్‌లో ప్రశ్నార్థకం. ఈ విధంగా ఇక ఎన్ని జరిగి ఉంటాయోనని చుట్టుపక్కలవారు అనుకోవడం జరిగింది.

## 15న ప్రత్యేక విద్యుత్ అదాలత్

మైదుకూరు మార్చి 13, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం కై ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉంటుందని డి.ఇ.ఇ జి.వి రామిరెడ్డి తెలిపారు. 15మార్చి2023 బుధవారం ఉదయం గం11:30 నుండి మధ్యాహ్నం గం1.30 నిముషముల వరకు మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయం నందు కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రసల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని మైదుకూరు డివిజన్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జి.వి.రామిరెడ్డి తెలియజేశారు. మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, దువ్వూరు బద్వేలు, గోపవరం, అట్లూరు, బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన, బి కోడూరు మండలాలకు సంబంధించిన విద్యుత్ విని యోగదారులు తమ విద్యుత్ సమస్యల పై వ్రాతపూర్వక ఫిర్యాదు ద్వారా మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయంలో తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**సిద్దవటం, మార్చి 13, ప్రభాతవార్త:** సిద్దవటం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన టీచర్ల, గ్రాడ్యుయేట్ల ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జడ్పీ ఉన్నత పాఠశాలలోని బూతు నెంబరు 37లో జరగా, గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జడ్పీ ఉన్నత పాఠశాలలోని బూతు నెంబరు 95లో జరిగాయి. టీచర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 51 ఓట్లకు గాను 49 పోల్ కాగా 96.08 శాతం నమోదైనట్లు పీవో కె.వీరశేఖర్, ఏపీవో ముంతాజ్ బేగం తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 940 ఓట్లకు గాను 742 పోల్ కాగా 78.50 శాతం నమోదైనట్లు పీఓ సీతారాం, ఏపీవో ప్రతాప్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలను తహసీల్దార్ శంకర్ రావు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సిద్ద వటం ఎస్సై తులసీ నాగప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

### - ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు



**సిద్దవటం, మార్చి 13, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరపల్లె వద్ద ఆదివారం రూ.300 విషయమై వాగ్వాదానికి దిగి భీమిశెట్టి లక్ష్మీ నరసింహులు (28)ను అత్యంత కిరాతకంగా హత్య చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలను సోమవారం అరెస్టు చేసినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు వెల్లడించారు. మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం పోలీసుస్టేషన్‌లో హత్యకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉప్పరపల్లి గ్రామానికి చెందిన భీమిశెట్టి లక్ష్మి నరసింహులు అనే వ్యక్తి అతని పెద్దమ్మ ఇంట్లో పెరిగిన టేకు చెట్లను నరికేందుకు మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన వత్తూరి శ్రీనివాసులు, అతని ఇద్దరు కుమారులైన నాగేంద్ర మణీంద్రలతో రూ.600కు బేరం కుదుర్చుకున్నారన్నారు. నిందితులు మరో రూ.200 డబ్బులు అదనంగా ఇవ్వాలనడంతో ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతో పైముగ్గురు నిందితులు అతనిపై కోపంతో మారణాయు ధాలతో ఉప్పరపల్లికి వెళ్లి నరసింహులును శ్రీనివాసులు పట్టుకోగా మణీంద్ర రించ్ స్క్రూ డ్రైవర్‌తో నరసింహులును పొడిచాడన్నారు. వెంటనే నాగేంద్ర వాటర్ పైపు, ఇనుపరాడ్డుతో కొట్టడం వల్ల తీవ్ర గాయాలతో మృతి చెందాడన్నారు. మృతుని తల్లి ఆదిలక్షుమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం సిద్దవటం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా శవ పంచనామా నిర్వహించి నేర స్థలం క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. నిందితులు శ్రీనివాసులు, మణీంద్ర, నాగేంద్రను మండలంలోని కడప రాజంపేట ప్రధాన రహదారిలోని మలినేనిపట్నం గ్రామం వద్ద గల హెచ్‌పీ పెట్రోలు బంకు వద్ద అరెస్టు చేశా మన్నారు. నిందితులు హత్య కు వినియోగించిన ఒక రింగ్ స్క్రూ డ్రైవర్, ఇనుప వాటర్ పైపును స్వాధీనం చేసుకున్నారు.

**24 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులను అభినందించిన ఎస్పీ**

పోలీసుల సమిష్టి కృషి హత్య కేసును 24 గంటల్లో చేదించడంలో ప్రత్యేకంగా చొరవ చూపిన కడప సబ్ డివిజన్ అధికారి బి.వెంకట శివారెడ్డి, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, పోలీసులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

ఖాజీపేట మార్చి 13, ప్రభాతవార్త



ఖాజీపేట స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికలకు పోలింగ్ కేంద్రమును అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్ని కల సందర్భంగా పోలింగ్ కేంద్రము వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 89 మంది ఉపా ధ్యాయ ఓటర్లు ఉండగా 83 మంది, పట్టభద్రులు 1563 మంది ఉండగా 1153 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తహశీల్దార్ రమణారెడ్డి వెల్లడించారు. పోలింగ్ కేంద్రమును తహసీల్దార్ రమణా రెడ్డి, ఖాజీపేట యస్ఐ కులాయప్ప పరిశీలించారు . పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం పోలింగ్ అధి కారులు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి జిల్లా కేంద్రమునకు తరలించారు.

## తెలుగుపాటకు ఆస్కార్ అవార్డు అభినందనీయం

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త

అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డు సొంతం చేసుకున్న ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం భారతీయ సినిమాకు గర్వ కారణమని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందులోనూ ఆ చిత్రంలోని తెలుగు పాటకు పురస్కారం దక్కడం మరింత సంతోష కరమన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా తెలుగు చిత్రం సత్తా చాటిన ఆర్‌ఆర్‌ఆర్ ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వెలు గులు విరజిమ్మడం హర్షణీయమన్నారు. అంతటి గొప్ప చిత్రాన్ని ప్రేక్షకు లకు అందించిన చిత్ర దర్శకుడు రాజమౌళి, నటులు, 'నాటు నాటు' పాట సంగీత దర్శకుడు, గీత రచయిత, నృత్య దర్శకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో హాలీవుడ్ స్థాయిని తలదన్నే చిత్రాలు నిర్మించే సత్తా తెలుగువారికి మాత్రమే ఉందనే సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన చిత్రబృందానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## జానపదమా జయ జయహో

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త



తెలుగు పాటకు విశ్వ హారతులు పడుతూ "ఆస్కార్" (విశ్వపురస్కారం) అందుకున్న తెలుగు పాటకు అభివందనం అని కళారత్న, జానపద పరిశోధకులు విద్వాన్, డాక్టర్ మూలె రామమునిరెడ్డి తెలిపారు. నాటు నాటు" పాట రచయిత చంద్ర బోస్‌కి, సంగీతం అందించిన కీరవాణికి, నటులకు అభినందనలు తెలిపారు. గతంలో తెలుగు పాటలకు వచ్చిన పురస్కారాలు మణిహారాలైతే, ఈ పురస్కారం విశ్వ మణిహారం అని కొనియాడారు.

# ప్రశాంతంగా పోలింగ్

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో**

**కాశినాయన, మార్చి 13 ప్రభాతవార్త :**



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికలు మండలంలో సోమవారం ప్రశాంతంగా జరగడంతో అధికారులు, మండల తహసీల్దారు, ఎంపీడీవో, ఎస్ఐ సంతోషం వ్యక్తం చేశారు. పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓటర్లు 15 పంచాయతీలకు 771 మంది ఉండగా 534 ఓటింగ్ జరిగి 69.2శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 40 ఓట్లు ఉండగా 39 పోల్ అయింది. 97.5 శాతం పోలింగ్ నమోదుకావడం జరిగింది. ఉదయం 11-30 గంటల ప్రాంతంలో ఆర్డీవో ఆకుల వెంకట రమణ మండలంలోని నరసాపురం హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరగడంతో మండలంలోని 15 పంచాయతీలకు సంబంధించిన ఓటర్లు మరియు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# నీతికి.. అవినీతికి మధ్య జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**- మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి,**

**టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు**

**రాయచోటి రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యానికి, అరాచకానికి, నీతికి, నిజాయితీకి, అవినీతికి, అక్రమ పాలనకు మధ్య జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మొత్తం మీద ప్రశాంతంగా జరగడం హర్షణీయమని రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు లు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం వారు గాలివీడు మండల కేంద్రంలో పోలింగ్ సరళిని తెలుసుకునేందుకు వెళ్లిన సందర్భంగా ఇరువురు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటికి నుంచి రాష్ట్రంలో అవినీతి, అక్రమ అరాచక పాలన సాగుతోందన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని మరవడమే కాకుండా అన్ని రకాల వస్తువుల పైన ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యులను నారా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు, పిల్లలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ఈ క్రమంలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతంగా జరగడం చూస్తే ఉపాధ్యాయులు, పట్టభద్రులు ప్రభుత్వంపై నివురుగప్పిన నిప్పులాగా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి ఉంటారని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వ పతనం ప్రారంభం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 2024లో సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలే నాంది పలుకుతాయన్నారు.

# ప్రధాని వ్యాఖ్యలు అర్థరహితం

**వేంపల్లె, మార్చి 13, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ నాకు సమాధి కట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మోదీ, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌కు, ప్రతిపక్షాలకు సమాధి కట్టాలని చూస్తున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐ, తదితర రాజ్యాంగ వ్యవస్థలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులపైనే మాత్రమే ఈ సంస్థలు దాడులు చేస్తున్నాయన్నారు.

# వేంపల్లెలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**వేంపల్లె, మార్చి 13, ప్రభాతవార్త :**



వేంపల్లెలో సోమవారం జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇందులో భాగంగా పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు బందోబస్తును పర్యవేక్షించారు. వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00గంటల వరకు ఎన్నికలు జరిగాయి. ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి చైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డిలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రులు 72.66శాతం, ఉపాధ్యాయులు 92.73శాతం పోలింగ్ నమోదైంది.డీఎస్పీ శ్రీనివాసులు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డితో పలు విషయాలపై చర్చించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**దువ్వూరు, మార్చి 13, ప్రభాతవార్త:**



పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రమైన దువ్వూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులకు 1, ఉపాధ్యాయులకు 1 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ 78 శాతం నమోదు కాగా, ఉపాధ్యాయుల ఎన్నికల పోలింగ్ 97శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు 1140 మంది ఉండగా అందులో 886 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 698 మంది పురుషులు, 188 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. మొత్తం మీద పట్టభద్రులకు సంబంధించి 78 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే టీచర్ల ఎమ్మెల్సీ పోలింగ్‌లో 68 మంది ఓటుహక్కు కలిగి ఉండగా వారిలో 61 మంది వినియోగించుకున్నారు. ఇందులో 48 మంది పురుషులు ఉండగా, 13 మంది మహిళా టీచర్లు తమ ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు మండల తహసీల్దారు రమాకుమారి, మండల అభివృద్ధి అధికారి జగదీశ్వర్‌రెడ్డి ఇన్‌ఛార్జి అధికారి రామచంద్రారెడ్డిలు ఎన్నికలు పర్యవేక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు ఏవో అమర్‌నాథ్‌రెడ్డి, ఏఈ సుబ్రమణ్యంలు పర్యవేక్షించారు. మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తెదేపా ఇన్‌ఛార్జి. పుట్టా సుధాకర్‌యాదవ్‌లు ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎప్పటికప్పుడు తమ కార్యకర్తలకు పర్యవేక్షణ చేస్తూ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# ప్రశాంతం ముగిసిన గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికలు

**ఒంటిమిట్ట మార్చి 13ప్రభాతవార :**



మండలంలోని ఒంటిమిట్ట ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైనది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి తమ ఓటుహక్కును వినియోగించుకున్నరు. ఉదయం నుంచి కొంత తక్కువఓటింగ్ జరుగుగా నిదానం పుంజుకుంది.మాధ్యాహ్నం 2 గంటలకు సుమారు 50 శాతం పైగా పోలింగ్ జరిగింది.గ్రాడ్యుయేట్‌లు స్వచ్ఛందగా వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. మండలంలో మెత్తం 820 గ్రాడ్యుయేట్ ఓటర్లు వున్నరు. ఇందులో 644 మంది ఓటును హక్కును వినియోగించుకున్నరు. ఆలాగే టీచర్స్ ఓట్లు 23 ఉండగా ఆందరు ఓటు హక్కును వినియోగించుకున్నరు. యువత బాగా వచ్చి ఓటువేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా వికలాంగులు కూడా వచ్చి ఓటు వేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా యస్ఐ మదుసూదన్‌రావు తగిన బందోబస్తును ఎర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రంనుంచి సుమారు 100 మీటర్లు 144 సెక్షన్ విదించారు. బస్టాండ్ ప్రాంతంలోని ఆంగళ్ళను మూసివేశారు.పోలీసు ఆదికారులు ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని క్షుణంగా పరిశీలించి లోపలికి పంపారు. త హసిల్దార్ శ్రీనివాసులరెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద వుండి ఆదికారులకు పలు సూచనలుఇస్తువచ్చారు. ఎన్నకల సరళిని ర్జాజంపేట ఎమ్మెల్యేమేడా వెంకటమల్లికార్జునరెడ్డి పరిశీలించారు.ప్రతి ఒక్కరూ ప్రశాంతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఆయా పార్టీనాయకులు తమ ఓటర్లును తరలించి ఓట్లు వేయించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**అధిక సంఖ్యలో పాల్గొన్న ఓటర్లు**

**చిట్వేలి, మార్చి 13 ప్రభాతవార్త**



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ నందు ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిట్వేలి మండల పరిధిలో 771 పట్టభద్రుల ఓటర్లకుగాను 577 ఓట్లు పోలవ్వగా సుమారు 75 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా 46 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సి ఓట్లకు గాను 44 మంది సుమారు 96 శాతం అత్యధికంగా ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకున్నారు. ఎలాంటి అవరోధాలు జరగకుండా స్థానిక ఎస్ఐ సుభాస్ చంద్రబోస్ తమ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. 87 సంవత్సరాల విశ్రాంత ఉపాధ్యాయుడు ఆకేపాటి వెంకటరెట్టి తమ ఓటును వినియోగించుకోవడం పలువురిని ఆశ్చర్యపరిచింది. అంతేగాక వికలాంగులు, చిన్నపిల్లలు కలవారు సైతం ఎమ్మెల్సి ఓటును వినియోగించుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

**రాయచోటి టౌన్, మార్చి 13ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం రాయచోటి-చిత్తూరు జాతీయ రహదారి రింగ్‌రోడ్డులో సోమవారం రోడ్డు ప్రమాదంలో తరుణ్ (11) మృతి చెందగా భూపతిరాజు (19)కు స్వల్ప గాయాలయ్యాయి. సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లికి చెందిన భూపతి రాజు తరుణ్ మోటర్ బైక్‌పై రాయచోటికి వస్తు ండగా తమిళనాడుకు చెందిన లారీ రింగ్ రోడ్ సమీపంలో డీకొనడంతో తరుణ్ లారీ వెనుక చక్రాల కింద పడడం అక్కడికక్కడే మృతి చెందాడు. భూపతి రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మమహ్మద్ రఫీ మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించి లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- తహసీల్దార్ పీర్‌మున్నీ**

**ఓబులవారిపల్లె, మార్చి 13, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం తహసీల్దార్ పీర్‌మున్నీ పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి మహిళలు, పురుషులకు వేరు వేరుగా బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేసి క్యూలైన్ల ద్వారా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూశారు. మండలంలో 1460 ఓట్లు పట్టభద్రులు ఉండగా అందులో 1061 ఓట్లు పోలయ్యాయని ఉపాధ్యాయులకు చెందిన 96 ఉండగా 85 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా పోలింగ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పోలింగ్ అధికారి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**కడప కార్పొరేషన్, మార్చి 13, ప్రభాతవార్త:**



కడప నియోజకవర్గంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం నుంచి మహిళలు పురుషులు క్యూలైన్‌లో ఉండి ఓట్లు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి కడప జిల్లా పరిషత్ కాంపౌండ్‌లోని డీపీఆర్సీ భవన్ ఈస్ట్ సైడ్ 16, 17, 18 రూములలో 3 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. కడప నియో జకవర్గానికి సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 2528 ఓట్లు కాగా 2235 ఓట్లు పోలయ్యాయి. 88.41 శాతం నమోదైంది. పురుషులు 1321 ఓటర్లు ఉండగా 1137 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. మహిళలు 1207 ఓటర్లు గాను 1098 మంది ఓటు వేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కడప నియోజకవర్గంలో 23 పోలింగ్ బూతు కేంద్రాల్లో అధికారులు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కడప నియోజకవర్గం ఓట్లు మొత్తం 18503 ఓట్లు గాను 12520 మంది ఓట్లు వేశారు. 67.66 శాతం ఓట్లు నమోదయ్యాయి. పురుషులు 10891 మంది ఓటర్లకు గాను 7465 మంది ఓటు వేశారు. 68.54 శాతం పురుషులు ఓట్లు శాతం నమోదైంది. మహిళలు 7610కి గాను 5054 మంది ఓట్లు వేశారు. మహిళా ఓట్ల శాతం 66.41 శాతం నమోదైంది. ఎన్నికలకు పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిం చారు.వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. అవాంఛనీయ సంఘటనలు ఏమీ జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**చిన్నమండెం, మార్చి 13ప్రభాతవార :**



మండలంలోని బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోమవారం జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.686 పట్టభద్రుల ఓటర్లకు గాను 546 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొ న్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 34కు గాను 33మంది ఓటు వేశారు. ఎన్నికలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తనిఖీ చేసి పోలీసులకు ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు. బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రశంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**వీరబల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి పోలింగ్ కేంద్రం వద్ద స్థానిక ఎస్ఐ రహీముల్లా ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు అదేవిధంగా 144 సెక్షన్ విధించారు ఈ పోలింగ్ కేంద్రాన్ని డి.ఎస్.పి భాస్కర్, రూరల్ సీఐ లింగప్ప తనిఖీ చేయడం జరిగింది. మండలం లో 707 మంది పురుషులు, 273 మంది మహిళలు మొత్తం 980 ఓట్లు ఉండగా 775 ఓట్లు పోలయ్యాయి, ఉపాధ్యాయుల ఓటర్లు 55 ఉండగా 48 ఓట్లు పోలయ్యాయి అని పోలింగ్ ఆఫీసర్ తెలిపారు ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొని ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తహసిల్దార్ తులసమ్మ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## 'వార్త'కు స్పందన

# సీసీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టిన వార్డు కౌన్సిలర్

**బద్వేలు అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త :**



ఈ నెల 12వ తారీఖున వార్త దినపత్రికలో మున్సిపాలిటీ పరిధిలోని మేదర కాలనీకి వెళ్ళే రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ప్రచురితమైన కథనానికి స్పందించిన వార్డు కౌన్సిలర్ నిమ్మకాయల మణి, ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల సుబోధ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రధాన రహదారి నుండి మేదర కాలనీకి వెళ్ళే రహదారికి మరమ్మత్తు పనులు పూర్తి చేయించారు. ప్రతి రోజూ మేదర కాలనీ మీదుగా అనేక వీధులకు ద్విచక్ర వాహనాలు, ఆటోలు రద్దీగా పోయే ఆ రహదారి ప్రధాన రహదారి వద్ద మరమ్మత్తులకు గురికావడంతో వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ విషయం తెలుసుకున్న వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడం పట్ల పలువురు వాహనదారులు, ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వార్డులో డ్రైనేజీ సమస్య ఉన్న కొన్ని వీధులలో డ్రైనేజీ పనులను కూడా వారు పూర్తి చేయడం పట్ల వార్డు ప్రజలు కౌన్సిలర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనం పెంచల్ బాబు, మాలే పెంచల్ రెడ్డి, చెన్నయ్యతో పాటు పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్**

**నందలూరు, మార్చి 13 ప్రభాతవార్త**



మూడు జిల్లాలు కడప, కర్నూలు, అనంతపురంకు చెందిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యింది. రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పోలింగ్ బూత్‌లను పరిశీలించి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలని తహశిల్దారు ఉదయ్ శంకర్‌రాజుకు, ఎంపిడిఒ ఔభాగ్యమ్మలకు సూచనలు జారీ చేశారు. రాజంపేట ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఎఎస్ఐ సుబ్బరాయుడులు, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం నెమ్మదిగా సాగిన పోలింగ్ తర్వాత పుంజుకొని భారీస్థాయిలో పట్టభద్రులు ఓట్లు వేసేందుకు క్యూలైన్‌లో ఎండను సైతం లెక్కచేయలేదు. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రుల బూత్ 87లో మొత్తం 942 ఓట్లు ఉండగా 712 ఓట్లు పోలై 75 శాతం పోలింగ్ నమోదు కాగా ఉపాధ్యాయులు బూత్ 37లో మొత్తం 75 ఓట్లు ఉండగా 65 మంది ఓటుహక్కు వినియోగించుకొన్నారు. 86 శాతం పోలింగ్ నమోదైంది.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**- పట్టభద్రులు 83.97 శాతం - ఉపాధ్యాయులు 90.47 శాతం**

**రామాపురం, మార్చి 13ప్రభాతవార్త:**



పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవ ర్గాలకు సోమవారం జరిగిన ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో ఆర్సీఎం చర్చి పాఠశాలలో పట్టభద్రులు పోలింగ్ కేంద్రం 107లో ఇందులో పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలో 730 ఓట్లకు 613 పోలింగ్ పోలు కాగ 83.97 శాతం ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రం నెంబర్ 53లో 42 ఓట్లకు గాను 38 ఓట్లు 90.47 శాతం పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అన్న మయ్య జిల్లా ఎస్పీ మండల కేంద్రంలోని రామాపురం ఆర్సీఎం చర్చి పాఠశాలలో సోమవారం జరిగిన ఎన్నికల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఉదయం 10.30 గంటల సమయంలో ఆయన పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్‌కు రామాపురం ఎస్ఐ కొండారెడ్డిలను ఆదేశించారు. డిఎస్పీ శ్రీధర్‌బా బు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**మానవత్వం సాటుకున్న కానిస్టేబుల్ రవీంద్రరాజు :**



సోమవారం జరిగిన ఆర్సీఎం చర్చి పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటు వేయడానికి వచ్చిన ఓ మహిళ ఓటు వేయడానికి తన బిడ్డతో వచ్చి బిడ్డ సహక రించకపోవడంతో ఆ పిల్లవాడిని చేరదీసి కానిస్టేబుల్ రవీంద్రరాజు ఆమె నుండి ఆ పిల్లవాణ్ణితీసుకుకొని ఓటు వేయడానికి మహిళకు సహకరించిన పట్ల అందరూ కానిస్టేబుళ్ల ప్రశంసించారు.



కోటిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కాలేజిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

**బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :**



పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బద్వేలు, గోపవరం మండలాల్లో ఓటు హక్కు కలిగిన రాజకీయ నాయకులు తమ ఓటును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకొని ఓటర్ల సరళిని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా చూడాలని పోలీసులను కోరారు. ప్రతి పోలింగ్ బూత్‌ను విజయమ్మ, రితీష్ రెడ్డి పరిశీలించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్ల సరళిని పరిశీలించి, ఓటు శాతం పెరుగుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిలోనూ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఆనందం ఉండడం అభినందనీయం అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న అడా ఛైర్మెన్

**బద్వేలు, మార్చి 13 ప్రభాతవార్త :**



పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సమేతంగా గురుమోహన్ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఓటర్ల సరళిని పరిశీలించారు. పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి అడుగడుగునా పోలీసులు విధులు నిర్వహిస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయడం అభినందనీయం అన్నారు.

# ఆస్కార్ అవార్డు లభించడం గర్వకారణం

**రాయచోటి రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:**



తెలుగు సినీ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఆర్ఆర్ఆర్ తెలుగు చిత్రానికి ఆస్కార్ అవార్డు దక్కడం చాలా అభినందనీయమని ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రంజిత్ రాయల్, గౌరవ అధ్యక్షులు పాలగిరి శ్రీనివాసరాజు, అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ శివవార్లలోని రాయుడు కాలనీలో ఆ సినిమాకు ఆస్కార్ అవార్డు రావడం సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని తెలుగు జాతి మరోసారి ప్రపంచ పటంలో నిలబడడం హర్షణీయమన్నారు. ఈ సినిమా విజయానికి కృషి చేసిన నటులతో పాటు దర్శకులు, సంగీత దర్శకులు తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతవాతావరణంలో పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**- ఎన్నికల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు**

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**



**రాయచోటి, మార్చి 13ప్రభాతవార్త:**

జిల్లాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. సోమవారం పట్టభద్రుల ఉపాధా య్యయ ఎమ్మెల్సీ ఎన్నికలు-2023, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మూడు డివిజన్లలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు. పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించామన్నారు. ప్రశాంతంగాగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బందికి, పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి, డివిజన్ స్థాయి ఎన్నికల సిబ్బందికి, నోడల్ అధికారులకు ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# హజరత్‌షా అలీ గంజే షాహిద్‌బాబా రహంతుల్లా ఉరుసులో పాల్గొన్న సుగవాసి

**చిన్నమండెం, మార్చి 13, ప్రభాతవార్త:**



ఆదివారం రాత్రి చిన్నమండెం గ్రామంలో వెలసిన హజరత్ షా అలీ గంజే షహిద్ బాబా రహమతుల్లా అలైహి వారి ఉరుసు కార్యక్రమునకు దర్గా కమిటీ వారు ఆహ్వానం మేరకు చిన్నమండం పట్టణ టీడీపీ నాయకులు, మైనారిటీ నాయకులతో కలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబుకి మైనారిటీ నాయకులు ఘజామాలతో ఘనస్వాగతం పలికి ప్రార్థనలు జరిపించారు. కార్యక్రమంలోచిన్నమండెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు తౌహిద్ ఖాన్. మాజీ సర్పంచ్ మల్లికార్జున. బాలచంద్ర యాదవ్.సైపుల్ల ఖాన్. రైస్ మిల్ శంకర.తంజీర్ ఖాన్.వాజీదాన్.రంతుల్లాఖాన్. తాజుద్దీనాన్. రామచంద్ర.షాబుద్దీన్.బాబు.సిద్దయ్య.సాదిక్.ఫరూక్.బర్కట్. బాబ్జాన్. ఫయాజ్. ఫయాజాన్.జవాదాన్.రంజిత్ రాయల్.జావీద్.టమాటాలు శివారెడ్డి. రంగా.జాఫర్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**వీరపునాయునిపల్లె, మార్చి 13, ప్రభాతవార్త :**



పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం వీరపునాయునిపల్లెలోని జడ్పీ హైస్కూల్ వద్ద పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలో 877మంది పట్టభద్రులు ఉండగా 651మంది ఓటు హక్కు వినియోగించుకుని 74.23శాతం పోలింగ్ నమోదైంది. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 45మంది ఓటర్లు ఉండగా 42మంది ఓటుహక్కు వినియోగించుకోవడంతో 93.93శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు, పోలీసులు చర్యలు తీసుకున్నారు. తహసీల్దారు ఉదయభారతి, ఎస్సై రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.